వలంటీర్లు సంక్షేమ సారథులు

● స్పీకర్ తమ్మినేని సీతారాం



వలంటీర్లను సత్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వలంటీర్ల సత్కార కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లను సేవారత్న, సేవావజ్ర, సేవా మిత్ర పురస్కారాలతో సత్కరించారు. స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వలంటీర్లు రథసారథులుగా పనిచేస్తున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ముందుచూపుతో ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తోందని సంతోషం వ్యక్తంచేశారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన వలంటీర్ల సేవలను కొనియాడారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు జి.వి.శివానందమూర్తి, లావేటి అనిల్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీసెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, సర్పంచ్ బొడ్డేపల్లి చాందినివెంకటసూర్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడేపల్లి హరి, ఇల్లాకుల సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ మురళీమోహన్ పాల్గొన్నారు.

అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం



గొట్టిపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

● పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
● గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన

కొత్తూరు:

గిరిజనులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గొట్టిపల్లి, పుల్లగూడ, చీపురుపల్లితోపాటు పలు గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలిపే కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. గిరిజనుల కోసం సీఎం జగన్ చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రధానంగా గొట్టిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో మెట్టూరు నుంచి గొట్టిపల్లి వరకు, గొట్టిపల్లి నుంచి దాపాకులగూడ, అడ్డంగి నుంచి అభలాసింగి, ఎగువమల్లిలగూడతోపాటు పలు గ్రామాలకు కోట్లాది రూపాయలతో రోడ్లు వేశామన్నారు. తరాల నుంచి ఆటవీ భూములు సాగు చేస్తున్న 800 మంది గిరిజనులకు పోడు పట్టాలు అందజేశామన్నారు. ఈ పట్టాలకు రైతు భరోసాతోపాటు పంట రుణాలు తీసుకునే సదుపాయాన్ని సీఎం జగన్ కల్పించారన్నారు. గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆటవీ పంటల సేకరణ కేంద్రాల నిర్మాణం, ఆటవీ పంటల నిల్వ ఉంచేందుకు శీతల కేంద్రాల నిర్మాణం చేపట్టామన్నారు. గిరిజనల కోసం 90 శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. గిరిజనుల పడుతున్న తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పలు గ్రామాల్లో బోర్లు తవ్వించామన్నారు. గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్ పాలనను చూడలేకే టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలుస్తామని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గొట్టిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, గొట్టిపల్లి, అడ్డంగి సర్పంచ్‌లు కళావతి, కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, పార్టీ నాయకులు రామకృష్ణ, గండివలస ఆనంద, పంకజదాస్, కామక త్రినాథరావు, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

ఆమదాలవలస రూరల్: మండలంలోని తోటాడ గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి కావడంతో శనివారం స్వామి వారి విగ్రహ ప్రతిష్టను వేద పండితుడు ఆరవెల్లి భాస్కరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. పూజల్లో సర్పంచ్ మెట్ట శారద, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

మెళియాపుట్టి: జగన్నకు చెబుదాంలో ప్రజాసమస్యలు ఓపికగా విని పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి భవానీశంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శనివారం సమీక్షించారు. గడువులోగా సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఇదివరకు వచ్చిన ప్రజా సమస్యలు, తీసుకున్న చర్యలపై ఆరాతీశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వారానికి ఒకసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. శాఖలవారీగా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు దృష్టిసారించాలన్నారు. సమస్యలపై అవసరమైనచోట ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు చేసిన వారు సంతృప్తి చెందేలా అధికారులు పనిచేయాలన్నారు. ఏఓ ధానకర్ణుడు, ఆర్ఐ వైకుంఠరావు, మండల ఏఓ తిరుపతి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తవలసలో నేత్ర వైద్య శిబిరం

ఆమదాలవలస రూరల్: మండలంలోని కొత్తవలస గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ మెట్ట నాగజ్యోతి, వైస్ సర్పంచ్ గురుగుబెల్లి వెంకటప్పలనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులు తప్పకుండా తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా కృష్ణతార



పాతపట్నం: పాతపట్నం మండలం ప్రహరాజపాలెంలో గల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల (బ్రిడ్జి స్కూల్) ప్రిన్సిపాల్‌గా ఆర్.వి.కృష్ణతార శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం కొక్కిరాయపల్లి అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి.అర్చన ప్రిన్సిపాల్ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. కృష్ణతారను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని జగనన్న లేవుట్‌లో గృహ నిర్మాణాలు వెంటనే చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల (బ్రిడ్జి స్కూల్)లో ప్రహరాజపాలెం, పాతపట్నం పంచాయతీలకు సంబంధించిన జనన్న కాలనీ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ డీఈఈ వి.నర్సింగరావు మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారులకు మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, సీసీ రహదారులు, విద్యుత్, ఇంటింటికీ కుళాయినీటితోపాటు కాలువలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు చేపడితే లబ్ధిదారుల ఖాతాలో నగదు జమచేస్తామన్నారు. హౌసింగ్ ఏఈ భాస్కరరావు, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఎంపీటీసీ కె.యరకయ్య, కొదూరు సర్పంచ్ నాగమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పనుకు మోహన్, శిర్ల జోగారావు, రాము, హౌసింగ్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

హిరమండలం: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తూరు కోర్టు సూపరింటెండెంట్ టి.నూకరాజు అన్నారు. మండలంలోని శాస్త్రులపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. మోటార్ వెయికల్ చట్టం, గృహ హింస చట్టం, భృణ హత్యలు, బాలకార్మికుల చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి వాటిపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ వాడకం ఉపయోగాలు, నష్టాల గూర్చి వివరించారు. న్యాయవాదులు ఆర్.రాజు, సి.హెచ్.ప్రసాద్, ఎస్ఐ జి.నారాయణస్వామి పాల్గొన్నారు.

11 నాటికి జేవీకే కిట్లు సరఫరా పూర్తిచేయాలి



కొత్తూరు: జేవీకే కిట్లును పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ పగడాలమ్మ

కొత్తూరు: జగనన్న విద్యా కానుకలు జూన్ 11 తేదీ నాటికి అన్ని పాఠశాలలకు సరఫరా పూర్తిచేయాలని టెక్కలి డిప్యూటీ ఈఓ పగడాలమ్మ స్థానిక ఎంఈఓ బి.శ్రీధర్‌కు ఆదేశించారు. కొత్తూరు ఉన్నత పాఠశాలలో ఉన్న జేవీకే కిట్లును శనివారం పరిశీలించారు. జూన్ 12 నాటికి విద్యార్థుల కిట్లు పంపిణీ చేయాలన్నారు. స్థానిక పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమర్చిన డిజిటల్ బోర్డును పరిశీలించారు.

బడి గంట మోగిన రోజునే పంపిణీ

హిరమండలం: జగనన్న విద్యా కానుకలు బడి గంట మోగిన రోజున పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ ఈఓ జి.పగడాలమ్మ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జేవీకే స్టాక్ పాయింట్‌ను శనివారం పరిశీలించారు. స్టాక్ పాయింట్ నుంచి పాఠశాలలకు వరకు విద్యాకానుకలు తరలించేటప్పుడు సంబంధిత రూట్ అధికారులు విధిగా ఉండాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వస్తువులు భద్రపరుచుకోవాలన్నారు. ఎంఈఓ కె.రాంబాబు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలకు జేవీకే కిట్లు సరఫరా..

సారవకోట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు జగనన్న విద్యా కానుక కిట్లు సరఫరాను శనివారం ప్రారంభించారు. ఇప్పటివరకు ఎమ్మార్సీకి చేరిన పాత్య, నోట్ పుస్తకాలు, గ్లాసులు, యూనిఫాంల సరఫరాను ఎంఈఓ ఎం.వి. రమణ ఆధ్వర్యంలో చేపట్టారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి మండలంలోని 84 పాఠశాలలో 4002 మంది విద్యార్థులకు వీటిని అందజేస్తామన్నారు.

అమృత్ సరోవర్ పనుల పరిశీలన



హిరమండలం: అమృత్ సరోవర్ పలనులు పరిశీలిస్తున్న బృందం

ఎల్.ఎన్.పేట: అమృత్ సరోవర్ చెరువులను గ్రామస్తులు బాగుచేసుకుని వినియోగించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయరాజు అన్నారు. మండలంలోని సిద్ధంతం గ్రామంలో జరుగుతున్న తాగునీటి కోనేరు పనులను శనివారం పరిశీలించారు. చెరువులో పూడికలను తొలగించి గట్లు బాగు చేసుకోవటంతోపాటు గట్లుపై మొక్కలు నాటాలన్నారు. గ్రామస్తులు భాగస్వామ్యంతో సిమెంటు బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీడీ పంచాది రాధ, ఏపీఓ శ్రీదేవి పాల్గొన్నారు.

హిరమండలం: ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో భాగంగా మండలంలోని అవలంగి, ధనుపురం, హిరమండలం గ్రామాల్లో జరిగిన అమృత్ సరోవర్ పనులను శనివారం టెక్కలి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.విజయరాజు బృందం పరిశీలించింది. పనుల నాణ్యతాప్రణాలను పరిశీలించారు.

చికిత్స పొందుతూ యాచకురాలి మృతి

మెళియాపుట్టి: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన యాచకురాలు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. మెళియాపుట్టి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఒడిశా రాష్ట్రం భిన్నాళ గ్రామానికి చెందిన మదనో ప్రధాన్ మతిస్థిమితం లేక కొన్నేళ్లుగా మెళియాపుట్టిలో యాచకవృత్తి చేసి జీవిస్తుంది. ప్రమాద విషయం తెలుసుకున్న ఆమె సోదరి సరోజిని వచ్చి 108 వాహనం ద్వారా టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించింది. పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. శనివారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.రాజేష్ తెలిపారు.

వ్యాక్సినేషన్

పొందూరు: మండలంలోని పిల్లలవలస గ్రామంలోని ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గర్భిణులు, చిన్నపిల్లలకు ఇమ్యూనైజేషన్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్ మాలతి శనివారం నిర్వహించారు. రెండేళ్లలోపు పిల్లలకు, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి టీకాలు వేశారు.



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఘనంగా ఆలయ ప్రతిష్ట

పాతపట్నం: మండలంలోని చిన్నపద్మాపురం గ్రామంలో నిర్మాణం చేపట్టిన కొదండ రామాలయం ప్రతిష్ట కన్నుల పండువగా సాగింది. శనివారం ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేకమైన స్థానాన్ని చేకుర్చింది ఆధ్యాత్మికమేనన్నారు. పరిపూర్ణ వ్యక్తిగా ఎదగాలంటే ఆధ్యాత్మిక మార్గం అవశ్యమని వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్తులతోపాటు సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఆలయ ధర్మకర్త సలుగు గోపాలస్వామి, సర్పంచ్ సింహాచలం, సలుగు గోవిందరాజులు, తూలుగు ప్రవీణ్, వెంకటరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మలేరియా నిర్మూలనే ధ్యేయం



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీతులసి

పాతపట్నం: మలేరియా వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మలేరియా నిర్మూలన మాసోత్సవాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ నెల ఆఖరు వరకు మలేరియా నిర్మలన మాసోత్సవాలు నిర్వహించి, వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టెక్కలి డీఎల్‌డీఓ అలివేలు మంగమ్మ, టెక్కలి, పాతపట్నం, పలాస, హిరమండలం ఎంపీడీఓలు, వైద్యులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌లో సత్తా

జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌లో సత్తా చాటారు. శనివారం విడుదలైన ఫలితాలలో పాఠశాలను నుంచి ఎడుగురు విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ తెలిపారు. జి.ప్రవిణిక, హెచ్.రాములు, ఎన్.గీతా, ఆర్.చాందిని, ఆర్.హేమ శ్రీ, ఎస్.చరణ్, ఎన్.నవీన్ ఉన్నారు. యలమంచిలి, శ్రీముఖలింగం ఉన్నత పాఠశాలల నుంచి సీహెచ్ ప్రవీణ్, బి.మౌనిక, జ్యోత్స్న పండా, కె.జగదీశ్వరి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రఘు, పల్లి విశ్వేశ్వరరావు తెలిపారు.

నలుగురు ఎంపిక

సారవకోట: మండలంలోని బుడితి, అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు ఎంఈఓ ఎం.వి.రమణ తెలిపారు. అలుదు పాఠశాల నుంచి కొల్లి శ్రీలత, బుడితి ఉన్నత పాఠశాల నుంచి పాటోజు భువన, పంగ ఉదయశ్రీ, పొన్నాన కావ్యశ్రీ ఎంపికయ్యారు. విద్యార్థులను ఎంఈఓతోపాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని ఎంపిక

నరసన్నపేట: మండలం ఉర్లాం స్కూల్లో చదువుతున్న కొల్లవానిపేటకు చెందిన కొల్ల కీర్తన ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం హార్షవర్ధన శర్మ తెలిపారు. కీర్తనకు ఉపాధ్యాయులు అభినందించారు.

ముగ్గురు విద్యార్థుల ఎంపిక..

హిరమండలం: హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మల్లాడ హారిక, అంధవరపు భరత్, వంజరాపు రాహుల్ ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం యు.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. వీరికి రూ.12 వేల చొప్పున నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. విద్యార్థులను అభినందించారు.



ప్రవిణిక (జలుమూరు)



రాములు (జలుమూరు)



గీత (జలుమూరు)



చాందిని (జలుమూరు)



హేమశ్రీ (జలుమూరు)



చరణ్ (జలుమూరు)



నవీన్ (జలుమూరు)



ప్రవీణ్ (జలుమూరు)



మౌనిక (జలుమూరు)



జ్యోత్స్న పండా (జలుమూరు)



జగదీశ్వరి (జలుమూరు)



కొల్లి శ్రీలత (సారవకోట)



పాటోజు భువన (సారవకోట)



పంగ ఉదయశ్రీ (సారవకోట)



పొన్నాన కావ్యశ్రీ (సారవకోట)



కీర్తన (నరసన్నపేట)



హారిక (హిరమండలం)



భరత్ (హిరమండలం)



రాహుల్ (హిరమండలం)

సంక్షిప్తంగా...


పోలీస్ స్టేషన్ తనిఖీ

మెళియాపుట్టి: స్థానిక పోలీస్ స్టేషన్‌ను టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి శనివారం తనిఖీ చేశారు. బాధ్యతలు స్వీకరించి మొదటిసారి మెళియాపుట్టి రావడంతో కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాన్నారు. ఒడిశా సరిహద్దు మండలం కావడంలో మత్తుపదార్థాల రవాణాపై దృష్టి సారించాలన్నారు. ఎస్ఐ రాజేష్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పొందూరు: నగదు రహిత లావాదేవీలు ఖాతాదారులకు ఎంతో సురక్షితమని తాడివలస ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని తాడివలసలో ఏపీజీవీబీ బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు ద్వారా అందజేస్తున్న బంగారు, వ్యవసాయ రుణాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు, రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. ఏపీజీవీబీ ఎఫ్ఎల్‌సీ నోడల్ అధికారి రాఘవేంద్ర, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణకు సైక్లింగ్ ఔషధం



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: సైక్లింగ్ ద్వారా ఆరోగ్యరక్షణకు అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని మండలంలోని ఇల్లాయిపురం గ్రామీణ ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో సంతోష్ కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ సైక్లింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లాయిపురంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైక్లింగ్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని, కండరాలు బలపడేందుకు సహకరిస్తుందన్నారు. శరీర బరువుతగ్గేందుకు, గుండె ఆరోగ్యానికి మంచిదని, రక్తపోటు తగ్గిస్తుందన్నారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

జలుమూరు ఎంపీడీఓగా అప్పారావు



జలుమూరు: జలుమూరు ఎంపీడీఓగా ఐవీ అప్పారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన జీవీ రవికుమార్ బదిలీ అయ్యారు. పార్వతీపురం ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా పనిచేసిన అప్పారావు ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందజేస్తానని తెలిపారు.

ఏఓగా ప్రసాదరావు



కొత్తూరు: కొత్తూరు మండల పరిషత్ కార్యాలయం ఏఓ (పరిపాలనాధికారి) గా బీవీఆర్ ప్రసాదరావును నియమించారు. ప్రసాదరావు శనివారం విధుల్లో చేరారు. ఇంతవరకు ఇక్కడ ఏఓగా పనిచేసిన బి.చిన్నమ్ముడు సారవకోట ఏఓగా బదిలీపై వెళ్లారు. కొత్తూరు సీడీపీఓ టి.విమలారాణిని పాతపట్నం సీడీపీఓగా బదిలీ అయ్యారు. కొత్తూరు సీడీపీఓగా కొత్తూరులో పనిచేస్తున్న ఏసీడీపీఓ విమలకుమారి సీడీపీఓగా విధులు నిర్వహించేందుకు ఉత్తర్వులు వచ్చాయి.

ఐసీడీఎస్ సీడీపీఓగా విమలారాణి



పాతపట్నం: పాతపట్నం అంగన్‌వాడీ ప్రాజెక్టు సీడీపీఓగా టి.విమలారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమే కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీడీపీఓ పార్వతి జిల్లా మహిళా ప్రాంగణానికి(ఎచ్చెర్ల) బదిలీపై వెళ్లారు. పాతపట్నం-9 అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీఓ పరిశీలించారు.

వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ



ముద్దాడ వీధిలో కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు శనివారం పంపిణీ చేశారు. నరసన్నపేట టౌన్‌లో 25 కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 310 మందికి సచివాలయ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో కిట్లు అందజేశారు.

అమ్మో.. ఎండ



కాలేజీ రోడ్డు కూడలి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు వెలవెలబోయిన ప్రధాన రహదారి

నరసన్నపేట: ఎండల తీవ్రత రోజురోజుకీ పెరుగుతుంది. జూన్ వచ్చినా సూర్యుని ప్రభావం తగ్గడం లేదు. శనివారం సూర్య ప్రతాపానికి నరసన్నపేట పట్టణంలో ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. ప్రధాన రోడ్లు వెలవెలబోయాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, వైఎస్సార్ కూడలి, కాలేజీ రోడ్డు తదితర కూడళ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. ఆర్టీసీ కాంప్లెక్స్-పల్లిపేట కూడలి మధ్య మధ్యాహ్నం 2 నుంచి జనసంచారం లేక వెలవెలబోయింది. నిత్యం రద్దీగా ఉండే కాలేజీ రోడ్డు కూడా బోసిపోయి కనిపించింది.

నాడు-నేడు పనులు పూర్తిచేయాలి

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనులు పూర్తి చేయాలని ఎంఈఓ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. తన కార్యాలయంలో సీఆర్పీలతో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నాడు-నేడు పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.